

## గాజాలో పుట్టిన ప్రతి బిడ్డ మాకు శత్రువే

ఇజ్రాయెల్ నేత మోషే ఫైగ్లిన్ కీలక వ్యాఖ్యలు

2


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 23 మే 2025




2

కుంకీ ఏనుగుల రాకపై

## లోకేశ్ అభినందనలు


సంపుటి: 15, సంచిక: 46, పేజీలు 8, వెల: 4.00


Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కేసీఆర్ వైఫల్యాలను...

# ఎత్తి చూపిన కవిత

### కేసీఆర్‌తో మాట్లాడే అవకాశం ఉన్నా, లేఖ రాయడంలో అంతర్యం?

- కాంగ్రెస్ ఆరోపణలను నిజం చేసిన కవిత
- ఎవరికి అందనంత దూరంలో కోటరీ గుప్పిట్లో కేసీఆర్
- బీఆర్ఎస్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు
- తండ్రి వైఫల్యాలను ఎత్తి చూపిన కూతురు
- బీజేపీకి చేరువవుతున్న తీరును తప్పు పట్టిన కవిత
- కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ లేఖను సంధించిన తనయ





హైదరాబాద్ మే 22 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బట్ట టబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీతో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో

..మిగతా 2లో



కాల్పుల విరమణ కోసం...

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

### పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

### ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులు

### ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతలు

### మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ

### రాజస్థాన్ వేదికగా పలు స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

జయపుర,మే 22(నిఘా న్యూస్): మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని గుర్తు

..మిగతా 2లో



## కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు

వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు

అందాల పోటీలతో దుబారా ఖర్చులు

పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ విమర్శలు

2

కాళేశ్వరం కమిషన్ తీరుపై...

## కేసీఆర్‌తో హరీష్ మంతనాలు



గజ్వేల్ మే 22(నిఘా న్యూస్): కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ-అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కేసీఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా లేదా ఆరోగ్యం సరిగా లేదు. రాలేమని తప్పించుకుంటారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కేసీఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో

..మిగతా 2లో

## యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ మంజూరు

### ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం

### ప్రభుత్వం సహకరిస్తే వేగవంతంగా అభివృద్ధి పనులు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

### బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్ మే 22(నిఘా న్యూస్): తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయ బోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు. 'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ. 80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు

..మిగతా 2లో

## ఉత్పత్తి రంగంలో యువతకు ప్రోత్సాహం



### ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

### రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి

### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి

హైదరాబాద్ మే 22(నిఘా న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే

..మిగతా 2లో

## అమరావతిని బంగారంతో కడుతున్నారా?

### ఆకాశాన్ని తాకుతున్న ఏపీ అప్పులు

- స్కామ్‌లకు పరాకాష్టగా అమరావతి
- సొంత ఆస్తులను పెంచుకునేలా అప్పులు
- గతంలో టెండర్ల పనులకూ.. నేటికి పొంతన ఏదీ
- నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41,107 కోట్లు మాత్రమే
- అప్పటికే 6 వేల కోట్ల పనులు పూర్తి చేశారు
- ఇంతగా పెంచడం..ఏమైనా బంగారంతో కడుతున్నారా
- మీడియా సమావేశంలో వైఎస్ జగన్ విమర్శలు



2




నాంపల్లి కోర్టుకు

## సీఎం రేవంత్

ముఖ్యమంత్రి హోదాలో రెండోసారి కోర్టుకు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని

బేగంబజార్, నల్గొండ, మెదక్ పీఎస్‌లలో

గతంలో కేసులు నమోదు

2



ఈడీ అన్ని లిమిట్స్

## దాటుతోంది

పెడరల్ నిర్మాణాన్ని మొత్తం ఉల్లంఘిస్తోంది

ఈడీపై సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు

2

## కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు

హైదరాబాద్ మే22(నిఘా న్యూస్): కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకు పోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ది జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## ఈడీ అన్ని లిమిట్స్ దాటుతోంది

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్- ఈడీపై గురువారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని పరిమితులు దాటుతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశ సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోందని మండిపడింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్- టాస్మాక్‌పై దర్యాప్తు, దాడులను నిలిపివేస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించింది. TASMAC సంబంధించిన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసిహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. టాస్మాక్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. టాస్మాక్ మద్యం దుకాణాలను ఇచ్చే కార్పొరేషన్ అని తెలిపారు. ఈ దుకాణాలను ఇచ్చిన వారిలో కొందరు నగదు తీసుకుంటున్నట్లు తేలిందని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 2014-2021 మధ్య 41 ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసిందని అన్నారు. 2025లో ఈడీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేసిందని, అన్ని ఫోన్‌లను తీసుకొని క్లోన్ చేశారని సిబల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో స్పందించిన సీజేఐ, "ఈడీ వ్యక్తులపై కేసు నమోదు చేయొచ్చు. కానీ ఒక కార్పొరేషన్‌పై క్రిమినల్ కేసు ఎందుకు" అని అడిగారు. అనంతరం ఈడీ అన్ని పరిమితులను దాటుతోందన్నారు. రాష్ట్రం ఇప్పటికే అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిందని, వారిపై చర్యలు తీసుకుంటున్నారని సీజేఐ అన్నారు. ఈడీ అనవసరంగా(ఇలా ఎందుకు చేయాలి), ముందస్తు నేరం ఎక్కడ ఉంది ఇందులో అని సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు టాస్మాక్ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం నిర్ణయించింది. ఈ విషయంలో ఈడీ సమాధానం దాఖలు చేయాలని చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ సెలవుల తర్వాత చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈడీ తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు, తాము(ఈడీ) ఏ తప్పు చేయలేదని ధర్మాసనానికి చెప్పారు. రూ.1000 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. లెక్కలో లేని నగదు సృష్టించారని చెప్పారు. ఈ సమాచారాన్ని అఫిడవిట్‌లో సమర్పించడానికి కోర్టును రాజు అనుమతి రోరారు. దానికి కోర్టు అనుమతిచ్చింది.

## కుంకీ ఏనుగుల రాకపై లోకేశ్ అభినందనలు

అమరావతి మే 22 (నిఘా న్యూస్): కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలని లోకేశ్ పేర్కొన్నారు.

## నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్

హైదరాబాద్ మే 22 (నిఘా న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ నమోదైన కేసుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. పీసీపీ చీఫ్‌గా ఉన్న టైంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, నిబంధనల ఉల్లంఘనలపై అప్పట్లో నల్గొండ టూటౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. విచారణలో భాగంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రెండోసారి కోర్టుకు హాజరయ్యారు. సంబంధం లేని కేసుల్లో ఇరికించారు : మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20న సీఎం హూదాలో మొదరిసారి కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను ఎలాంటి నేరం చేయలేదని, సంబంధం లేని కేసుల్లో ఇరికించారని రేవంత్ చెప్పారు. ఈ మేరకు న్యాయస్థానం సీఎం రేవంత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని పీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతివర్మ పేర్కొన్నారు.

# కాల్పుల విరమణ కోసం...
# కాళ్ల బేరానికి పాకిస్తాన్

మొదటి పేజీ తరువాయి...

చేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు, అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి, మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడిరచారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణు బెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన



నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేటలో అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు. యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

## కేసీఆర్ వైఫల్యాలను ఎత్తి చూపిన కవిత

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని, ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదల్కెందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా, బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ ఛైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి, నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కేటీఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కేసీఆర్‌ను పక్కన పెట్టారని, కేటీఆర్ అంతా తాన్కె కేసీఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

## గాజాలో పుట్టిన ప్రతి బిడ్డ మాకు శత్రువే

ఇజ్రాయెల్ మే 22: ఇజ్రాయెల్- హమాస్ మధ్య ఏళ్లకు ఏళ్లుగా ఆధిపత్య పోరు నడుస్తూనే ఉంది. అయితే వీరిద్దరి యుద్ధంలో గాజాలోని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. చిన్నారుల మృతుల సంఖ్య పెరుగుతోంది. ఓవైపు ఆకలి కేకలు, మరోవైపు ఆర్తనాదాల మధ్య గాజా ప్రాంతం అట్టుడికి పోతోంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య చర్చలు పలు దఫాలుగా జరుగుతున్నప్పటికీ అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చడం లేదు. ఈ క్రమంలో ఇజ్రాయెల్ కు చెందిన నేత మోషే ఫైగ్లిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో పుట్టిన ప్రతి బిడ్డ, ప్రతి చిన్నారి మాకు శత్రువు అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోషే ఫైగ్లిన్ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.

"మా శత్రుత్వం హమాస్ తో కాదు. హమాస్ వద్ద ఉన్న మిలిటరీ కాదు. గాజాలోని ప్రతి బిడ్డ, ప్రతి చిన్నారి మా శత్రువు. వీలైనంత త్వరగా గాజాను స్వాధీనం చేసుకోవాలి. అక్కడ ఇజ్రాయెల్ జెండా ఎగరాలి. గాజాలోని ఒక్క శిశువు కూడా జీవించడానికి వీలు లేదు. ఇదే విజయం" అని మోషే ఫైగ్లిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చిన్నారులపై ఆయన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి.

అంతకుముందు ఇజ్రాయెల్ లోని ది డెమోక్రాట్స్ పార్టీ అధినేత, ఐడీఎఫ్ మాజీ డిప్యూటీ చీఫ్ యెయిర్ గోలాన్ ఇజ్రాయెల్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్నారులను చంపడం నెతన్యాహూ ప్రభుత్వం హాబీగా మార్చుకుందని దుయ్యబట్టారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై మోషే ఫైగ్లిన్ ఈ విధంగా స్పందించారు.

## ఉత్పత్తి రంగంలో
## యువతకు ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి...

సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని పిలుపునిచ్చారు. పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. అదివి బిడ్డల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ మంజూరు

మొదటి పేజీ తరువాయి...

కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సీఎం కేసీఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించు కున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్, యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎంతో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

## అమరావతిని బంగారంతో కడుతున్నారా?

అమరావతి మే 22 (నిఘా న్యూస్): రాజధాని అమరావతి స్కాంలకు పరాకాష్టగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అమరావతి పనుల కోసం 2018 లోనూ టెండర్లు పిలిచారు. నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41, 107 కోట్లు. దాదాపు 6 వేల కోట్లు పనులు చేశారు. మిగిలిన రూ. 35 వేల కోట్లతో పనులు చేయాల్సి ఉంది. కానీ, అప్పుడు ఖరారైన టెండర్లను ఇప్పుడు రద్దు చేశారు. మిగిలిన ఆ పనుల అంచనాలు అమాంతం పెంచేశారు. ఇప్పటికే కట్టిన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు కాకుండా మళ్లీ కడతారట. అంటే అన్నీ గంగపాలు చేసినట్లే!. అమరాతి కోసం చంద్రబాబు అప్పుల మీద అప్పులు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలకు అడ్డు కాకూడదని.. మా హయంలో తెచ్చిన జ్యుడీషియల్ ప్రివ్యూ తీసేశారు. రివర్స్ టెండరింగ్‌నూ రద్దు చేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు లేవు. కానీ, స్కాంల కోసమే మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తెచ్చారు. అడ్వాన్స్‌ల పేరిట 10 శాతం ఇచ్చి 8 శాతం తీసుకుంటున్నారు. 2018 ఐకానిక్ టవర్‌ల పేరిట టెండర్లకు పిలిచారు. మిగిలిన పనులను ఇప్పుడు నిర్మాణ వ్యయం 4,468 కోట్లు. 2018తో పోలిస్తే దాదాపు రూ.2,417 కోట్లు (105 శాతం) పైగా పెంచారు. చదరపు అడుగుకు రూ.8, 931. అంటే ఏమైనా బంగారంతో కడుతున్నారా? అని జగన్ ప్రశ్నించారు. అయ్యా చంద్రబాబూ సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' అని వైఎస్ జగన్ సూచించారు. అభివృద్ధి మంత్రం తన చేతిలో ఉందని ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన హామీలను గుర్తు చేసారు. మరింత సంక్షేమం చేస్తామని చెప్పారు. కానీ, 12 నెలలు పూర్తయ్యినా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కాలేదు అన్నారు. ఇక రాష్ట్ర వృద్ధి రేటు కేవలం 3.08 శాతమేనని, మరోవైపు, దేశ స్థాయిలో గ్రాస్ టాక్స్ రెవెన్యూ వృద్ధి రేటు 13.76 శాతం ఉందని అన్నారు. ఏపీ ఆదాయం మాత్రం చంద్రబాబు, ఆయన మంత్రుల జేబుల్లోకి వెళ్తోంది అని జగన్ అన్నారు. ఈ ఏడాది మాత్రమే రూ.81,597 కోట్ల అప్పులు చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,32,671 కోట్ల అప్పులు తీసుకుంది. ఇందులో



సగం అప్పులు ఒక్క ఏడాదిలోనే చేసి పెట్టారు. రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టడమంటే ఇదే కావచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే యాక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో రూ.11 వేల కోట్ల స్కాం జరిగిందని అన్నారు. మేము 2021లో సెకి సంస్థతో 2.49 రూపాయల ధరకు ఒప్పందం చేసాం. కానీ ఇప్పుడు అదే ఒప్పందాన్ని 2.11 రూపాయల ధరకు కుదిర్చారు. 25 ఏళ్ల కాలంలో ప్రజాధనంగా రూ.11 వేల కోట్లు ఆ సంస్థకు మళ్లిస్తున్నారన్నారు. ఒప్పందంపై తప్పు ఎక్కడుందో చూపిస్తే మాకే చెప్పండి. రామేశ్వర్ ప్రసాద్ గుప్తా అనే వ్యక్తి 2023లో సంస్థకు ఛైర్మన్ అయ్యారు. కానీ మీడియా వాళ్లు అసత్య ఆరోపణలు చేస్తూ మాపై దూషణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు నిరూపణలతో చెబుతున్నాం. కానీ ఎల్లో మీడియా అబద్దాలతో మోసం చేస్తోంది. లోకేష్ స్నేహితుడికి 99 పైసలకు భూములు కట్టబెట్టారు. ఈ వ్యవహారాలు చూస్తుంటే ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఉన్నట్టు తెలుస్తోందని జగన్ తెలిపారు. అమరావతి ఓ సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ఆకాశాన్ని అంటేలా అప్పులు చేస్తున్నారు. 'అయ్యా చంద్రబాబూ సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న పాలనా పరిస్థితులు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగన్ కౌంటర్లు హాట్ టాపిక్ గా మారాయి.

## కాళేశ్వరం కమిషన్ తీరుపై... కేసీఆర్‌తో హరీష్ మంతనాలు

మొదటి పేజీ తరువాయి...

నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.

# యువతకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిన మందడపు

- నేటి తరం కమ్యూనిస్టులకు నాగేశ్వరరావు ఆదర్శం
- నాగేశ్వరావు వర్ధంతి సభలో

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**




**మధిర, మే 22(నిఘా న్యూస్):** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారి పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించటం ద్వారా మందడపు నాగేశ్వరావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే మధిర పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు.గురువారం మండల పరిధి మల్లవరం గ్రామంలో మాజీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లవరం మాజీ ఎంపిటిసి మందడపు నాగేశ్వరరావు నాలుగోవ వర్ధంతి మల్లవరం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.తొలుత సిపిఐ నాయకులు బీసీ కాలనీ, మల్లవరం సర్కిల్లో ఉన్న మందడపు నాగేశ్వరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మడుపల్లి లక్ష్మణ్, సట్టు అశోక్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, మల్లవరం ఎంపీటీసీగా నాగేశ్వరావు యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు.ప్రజలను,యువ కమ్యూనిస్టులను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని,ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను నాగేశ్వరరావు మరింత పెంచారన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మందడపు నాగేశ్వరరావు సతీమణి రాణి, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం,మచ్చ వెంకటేశ్వరరావు,జల్లా బ్రహ్మం,సిపిఐ మల్లవరం గ్రామ శాఖ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఐక్యం చేస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ**



**మధిర, మే 22 (నిఘా న్యూస్):** అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మత సామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని,సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ సూచించారు. హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా గురువారం దెందుకూరు గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. హనుమాన్ జయంతి వేడుక ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయితం రామయ్య, కపిలవాయి కృష్ణ, వలి సాహెబ్, యడ్లపల్లి సీతారామయ్య, కుంచం సతీష్బాక్యా శ్రీకాంత్, అద్దంకి రాఘవేంద్ర, యడ్లపల్లి కోటేశ్వరావు, కల్లూరి ఉమా, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**పెబ్బేరు, మే 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,రంగాపురం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చెక్కులను పంచారు. కార్యక్రమంలో నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి, గొడుగు పెద్ద ఎల్లస్వామి, ఎద్దుల శివరాజు,బండమీది లక్ష్మన్న, కావలి పెంటన్న పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులు ప్రయోగశాల వంటివి

**మండల విద్యాధికారి జయరాములు**




**పెబ్బేరు, మే22 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఒక ప్రయోగశాల వంటివని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పూర్తిగా అవగాహన చేసుకుని విద్యార్థులకు ఎఫ్ఎల్ విధానంలో బోధన నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, మండలంలో వివిధ ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## కాళ్లకల్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలు



**మనోహరాబాద్, 22 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ పరిధిలోని శివాలయం యందు ఆంజనేయస్వామి వారి జయంతిని పురస్కరించుకుని వేద పండితులు జక్కలవాడికి భాను ప్రకాష్ శర్మ, మారుతి ప్రసాద శర్మ, బాలకృష్ణ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సుందర ఖండ, పారాయణ పూర్వక, పంచ అమృత అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తరాలు నిర్వహించారు. ఈ కార్యనిర్వాహన దాతలు నేతికుంట వీరేష్, ఎల్.శ్రీనివాస్ గౌడ్, ఎర్ర వెంకటేష్ సహకారంతో ఆలయానికి పూల అలంకరణ చేయడం జరిగింది. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీ దంపతులు నత్తి లావణ్య ముదిరాజ్, మాజీ సర్పంచులు అనంత రెడ్డి, కమ్మరి వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు వి. మల్లారెడ్డి, ఏ ప్రభాకర్ గౌడ్, జె. ప్రభాకర్ గౌడ్, పి. చంద్రయ్య, ఆర్.దుర్గేష్, ముత్యం ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు పురం మహేష్, ఎల్. శేఖర్ గౌడ్, ఎర్ర కృష్ణ, ఈరక్క గోపాల్ కరాటే మల్లేష్, నత్తి బాలరాజ్, నత్తి బాబు, వుట్ల శ్రీశైలం, డిఎన్. రాజు, సోమేష్ గౌడ్, ఏర్కలి వెంకటేష్, వీరబోయిన లక్ష్మి నర్సయ్య, భక్తులు, గ్రామస్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## నాచారంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆందోళన

**జూలై 9న అఖిల భారత సమ్మెలో పాల్గొనాలని పిలుపు**




**నాచారం, మే 22 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా కార్మికులపై జరుగుతున్న అక్రమ ట్రాన్స్ఫర్లు, వేతనాల ఆలస్యం, టార్గెట్ల పేరుతో వేధింపులు వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టామని తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భానుకిరణ్ అన్నారు.దేశవ్యాప్త మెడికల్ రిప్రజెంటేటివ్స్ మే 21, 22 తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెలో పిలుపులో భాగంగా గురువారం మల్లాపూర్‌లోని ఫ్రాంకోఇండియా ప్రధాన కార్యాలయం ముందు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సతీష్ అధ్యక్షత వహించగా, తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భానుకిరణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులపై జరుగుతున్న అక్రమ ట్రాన్స్ఫర్లు, వేతనాల ఆలస్యం, టార్గెట్ల పేరుతో వేధింపులు వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ ధర్నా చేపట్టామని తెలిపారు. కార్మికులకు యూనియన్లు చాలా కీలకమని, హక్కులను కాపాడే సాధనంగా అవి నిలుస్తాయని మేడ్చల్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు పి.గణేష్ అన్నారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కార్మిక కోడ్ల వల్ల కార్మికుల హక్కులు తుడిచిపెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కోడ్ల అమలుకు రాష్ట్రాల అమెండ్మెంట్లు అవసరమని, ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించలేదని తెలియజేశారు. కొత్త చట్టాల ప్రకారం కార్మికులకు వేతనాలు ఆలస్యం అయినా, లేబర్ కోర్టుకు వెళ్లే అవకాశాలు తగ్గిపోతాయని, అధికారాలన్నీ తగ్గించి యజమానులపై ఆధారపడే విధంగా వ్యవస్థను మార్చారని అన్నారు. 8 గంటల పని వేళల బదులు 12 గంటల పని వేళలు అమలు చేసేలా మార్పులు జరిగినట్లు వివరించారు. కార్మిక నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు జూలై 9వ తేదీన నిర్వహించనున్న అఖిలభారత సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్, దుర్గాప్రసాద్, జగదీశ్వర్ చారి, సాయిరాం, రాజకుమార్, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి, మే 22 (నిఘా న్యూస్):** గౌతమ్ నగర్‌లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున నగర్ మల్లన్న దేవాలయం న్యూ మిర్జాలగూడలో గల హనుమాన్ దేవాలయంతో పాటు పలు ప్రాంతాలలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రత్యేక పూజలు, హోమాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## హజ్ యాత్రికులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**మౌలాలి, మే 22(నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీ నుండి హజ్ (పవిత్ర స్థల సందర్శన) యాత్రకు వెళ్లనున్న మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇబ్బాల్ ను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్ర సంపూర్ణంగా విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, డైమండ్ హిల్స్ కాలనీవాసులు హబీబుద్దీన్, స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై కుట్రలు : మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, మే 22(నిఘా న్యూస్):** కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు.గురువారం నామ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరించారు.దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు.కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

## హనుమాన్ జయంతి పూజలు నిర్వహించిన కార్పొరేటర్



**చిలుకానగర్, మే 22 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్‌లోని ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ముఖ్యంగా వారి ఆశీస్సులు కేసీఆర్, బండారి కుటుంబ సభ్యులపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఈవో కడలి వెంకన్న, ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర శర్మ, జూనియర్ అసిస్టెంట్ పెద్దిగారి శ్రీకాంత్, అర్చకులు సంతోష్ శర్మ, శ్రీకాంత్ శర్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫోటో బాలు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ధి సాధనకు నిదర్శనం హనుమంతుడు

- అంజన్న ఆశీస్సులతో సమృద్ధిగా పాడిపంటలు
- రంగాపురం భక్తాంజనేయ స్వామిని

**దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు**



**పెబ్బేరు, మే 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం భక్తాంజనేయ స్వామి అంజన్న ఆశీస్సులతో నియోజకవర్గమంతా పచ్చటి పంట పైర్లతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకొని గురువారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు. సంకల్ప సిద్ధికి నమ్మకానికి అపూర్వ స్నేహానికి సాధనకి నిదర్శనం హనుమంతుడు ఆంజనేయుడు అన్ని విధాలుగా మనకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి పనిలోనూ విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరుకుంటూ వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు,నాయకులు సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,యాపర్ల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మధుసూదన్ గౌడ్, రంగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్,మాజీ ఉప సర్పంచ్ పులేందర్ రెడ్డి,సాయి రెడ్డి,గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది శేఖర్,దాది రాముడు,పిట్ట మన్నెం,అలేటి నాగరాజు,కమ్మరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనగర్ కాలనీలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

**రామంతాపూర్, మే 22 (నిఘా న్యూస్):** రామాంతపూర్ శ్రీనగర్ కాలనీ లో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభతో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో పరమేశ్వర్ రెడ్డి కి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, రాజమౌళి,పరివేద వెంకటేశ్వరరావు,యాదగిరిరెడ్డి,రామబ్రహ్మం,రాజా మల్లు, పిచ్చయ్య చౌదరి, బాల స్వామి, సందీప్.జంగా రెడ్డి, పెంటయ్య, జలీల్ పాషా,శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, ముత్యాల జంగయ్య, సతీష్ గౌడ్, సందీప్, భాస్కర్, షాగా శ్రీధర్, శంకర్, అరుణ్, సాయి, జంగయ్య, సత్యనారాయణ, మల్లేష్, అంజయ్య, నరేష్, నరసింహ రెడ్డి, శివ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజి పనులు ప్రారంభం



**మల్కాజిగిరి, మే 22 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాం బికానగర్, ఆనందబాగ్ అష్ట భుజాదేవి అమ్మవారి దేవాలయం వద్ద 59లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అనుమతులతో వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి నుండి భూగర్భ డ్రైనేజీకి నిధులు తీసుకొచ్చామని చెప్పారు. ఇందుకు సహకరించిన గ్రేటర్ మాజీ కమీషనర్‌కు శ్రవణ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జి.హెచ్.ఎం.సిఏ.ఈ నవీన్, రమేష్, గిరి, కాలనీ వాసులు శ్రీనివాస్, సుధాకర్, అనంత్, నాని, నర్సింహా, రంగ నాథన్, లీలావతి, రవి, జైకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం

### 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి



**మహేశ్వరం, మే 22(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేదలకు న్యాయం జరుగుతుందని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నూతనంగా సాంక్షన్ అయిన రుబీనా, జరీనాకు సంబంధించిన రెండు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో 8 మంది పేదలకు ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సాంక్షన్ చేసిందన్నారు. రుబీనా,జరీనా ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకున్నా రన్నారు.వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంత, శమంతమ్మ, సయ్యద్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్ పూజలు



**శేరిలింగంపల్లి, మే 22 (నిఘా న్యూస్):** మియాపూర్ డివిజన్ లోని శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి దేవా లయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు పుర ప్రముఖులు స్వామి సన్నిధిలో ఆశీర్వచనాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమము మియాపూర్‌కి చెందిన ప్రముఖులు రాచ మల్ల కృష్ణ పటేల్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, డాంగ్ శ్రీనివాస్ గౌడ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సత్య రెడ్డి, కిరణ్, సాంబశివరావు, వినోద్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దోళ్ల కబ్జాలను వదిలేసి...

# పేదోళ్ల గుడిసెలను కూలుస్తున్నారు

- ఘనంగా సీపీఐ మేడిపల్లి మండల నాలుగవ మహాసభలు
- మండల కార్యదర్శిగా రచ్చ కిషన్ ఎన్నిక




**బోడుప్పల్, మే 22 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల నాలుగవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహాయ కార్యదర్శి జి దామోదర్ రెడ్డి, ఉమామహేష్, నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మీలో హాజరైనారు. జిల్లా సహాయ కార్యదర్శిలు జి దామోదర్ రెడ్డి, ఉమా మహేష్ లో మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద ప్రజల ప్రక్షాను నిలబడుతూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులను కర్షకులను వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి వేలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. భగత్ సింగ్ నగర్ గుడిసెలలో పేదల ఇళ్లపై రెవెన్యూ అధికారులు వానలకు కూలిన గుడిసెలు వాటిని మరమ్మతులు చేసుకుంటే రెవెన్యూ అధికారులు వెళ్లి వారిపై చర్యలు తీసుకుంటున్నారని అలాంటి చర్యలు మానుకోవాలని తెలియజేశారు. భూ కబ్జాదారులు చేస్తున్న కబ్జాలను చూసి చూడనట్టు వదిలేసి పేద ప్రజలు 20 సంవత్సరాల నుంచి వేసుకున్న గుడిసెలను మరమ్మత్తులు చేసుకుంటే వాటిపై చర్యలు తీసుకోవడం మానాలని కోరారు.

### మేడిపల్లి మండల నూతన కార్యవర్గం..

మేడిపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా రచ్చ కిషన్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ మాధవి, జి నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. కౌన్సిల్ సభ్యులుగా జె లక్ష్మి, కే ప్రమీల, మహాలక్ష్మి, దండు రమేష్, మాచర్ల కనకయ్య, భూతం ఐలయ్య, రచ్చ శ్యామ్, నర్సమ్మ, ఉప్పల కొమురయ్య, బాపరాజు, దండు మదర్, భూతం నరేష్, రమతారా, లక్ష్మమ్మ, ఎం విజయ్, నాగమణి, ఎండి అన్వర్, జ్యోతి, సోమయ్య, సైదులు, తమన్నా, మాధవ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆత్మగౌరవ పోరుకు తొలి పొద్దు భాగ్యరెడ్డి

### ఓయూలో ఘనంగా 137వ జయంతి వేడుకలు



**సికింద్రాబాద్, మే 22 (నిఘా న్యూస్):** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా దళిత ఉద్యమ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ137వ జయంతి కార్యక్ర మాన్ని మాల స్టూడెంట్ అసోసియేషన్ ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఘనంగా నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించ డాన్నీ స్వాగతిస్తూ అలాగే దళిత ఉద్యమ తొలిపొద్దు సామాజిక ఉద్యమకారులకు తొలి గురువు భాగ్యరెడ్డి వర్మ అని, నిజాం స్టేట్ హైదరాబాద్ సంస్థానంలో ఆత్మగౌరవ పోరుకు తొలి పొద్దుగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. హైదరాబాద్ సుల్తాన్ బజార్లో నివాసం ఉంటున్న సాధారణ దళిత మాల కుటుంబానికి చెందిన భాగ్యరెడ్డి వర్మ యుక్త వయసులో ఆర్య సమాజంలో కొంతకాలం పని చేశాడని, ఆర్య సమాజం నిర్వహకులు కిషన్ రావు, భాగ్యారెడ్డి సేవలను గుర్తించి వర్మ అనే బిరుదునిచ్చారని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు పెద్దపీట వేస్తున్న ఆ రోజుల్లో రెడ్డి కులానికి ఇచ్చే గౌరవాన్ని చూసి రెడ్డి అంటే పరిపాలదక్షుడిగా గౌరవం ఉంటుందని, వారికన్నా తమ జాతులు తక్కువ కాదని ఆయన పేరులో రెడ్డి చేర్చుకొని భాగ్యరెడ్డి వర్మగా పిలవబడ్డాడని, ఆనాడు సమాజంలో వ్యక్తుల మధ్య వ్యత్యాసం తొలగించడం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, దళిత బాలికలకోసం 26 పాఠశాలలు నెలకొల్పాడన్నారు. ఆనాడే ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల్లో చైతన్యాన్ని నింపిన భాగ్య రెడ్డివర్మ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు వలిగొండ నర్సింహా, కరుణ్, కాశినాధ్, కృష్ణ, రమేష్, సతీష్, నవీన్, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నీర్నెముల గ్రామాన్ని సందర్శించిన డీఎల్ పిఓ



**రామన్నపేట, మే 22 (నిఘా న్యూస్):** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో మంచినీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం డి ఎల్ పి ఓ పర్యటించారు. అట్టి విషయమై గ్రామంలో పర్యటించి విచారణ కోసం డి.ఎల్.పీ.వో ప్రతాప్ నాయక్ గురువారం నీర్నెముల గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుండి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు. తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైన సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని,జిల్లా కలెక్టర్ నిధులనుండి తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుట్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మిషన్ భగీరథ ఏ.ఈ, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి,బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్, నేమనంది లింగయ్య ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహ, రామచంద్రం ఆవుల సత్తయ్య, గంగుల విటల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్యకు అయ్యే ఖర్చును స్టూడెంట్స్ అకౌంట్స్‌లో వేయాలి

### తెలంగాణ ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



**ఉప్పల్, మే 22 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25శాతం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యకు అయ్యే ఖర్చు నేరుగా విద్యార్థులకు ఇవ్వాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు నేరుగా విద్యార్థిలకే ఇవ్వడం ద్వారా వారు తమకు నచ్చిన పాఠశాలలో చదువుకుంటారని ఆ మేరకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈమేరకు ఉప్పల్ ట్రస్మా ప్రెసిడెంట్ విజేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్య హక్కు చట్టాన్ని అమలు పరచాలని ఆలోచనలో ఉన్నదని ఆయన పేర్కొన్నారు అయితే ఇప్పటికే మూడు సంవత్సరాల నుండి బెస్ట్ స్కూల్స్ నిధులు విడుదల కాకపోవడంతో ఆ పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నారని స్కాలర్షిప్స్ నిధులు విడుదల కాక జూనియర్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఇబ్బందికి గురవుతున్నా రన్నారు.


## హనుమాన్ జయంతి పూజల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్



**ముషీరాబాద్, 22 మే (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్, కవాడిగూడ డివిజన్లో బండ మైసమ్మ నగర్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, బి,ఆర్,ఎస్ యువ నాయకులు ముఠా జై సింహ, వివేక్ నగర్ హనుమాన్ టెంపుల్ ఈవో దేవ నాదం ఆలయ చైర్మన్ జానకి సుధాకర్, వీరితోపాటు గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, కార్యదర్శి శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆకుల శ్రీనివాస్, పూన్న సత్యనారాయణ, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, సంతోష్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ గుప్తా,శ్రీహరి,మోజెస్, రాజేష్,రాజశేఖర్ గౌడ్, దుర్గా స్వామి, రవి యాదవ్, ముచ్చ కుర్తి పద్మ, శ్రీధర్ రెడ్డి, రాములు, శ్రీకాంత్, లవ్ కుమార్, ప్రతాప్ గౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి భాగ్యరెడ్డి వర్మ

### బడంగ్పేట్ మున్సిపల్ కమీషనర్ సరస్వతి



**బాలాపూర్, మే 22 (నిఘా న్యూస్):** అణగారిన వర్గాల చైతన్యం కోసం కృషిచేసిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి అన్నారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ 134 జయంతి పురస్కరించుకొని కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ఆయన అనేక సంస్కరణలు తెచ్చాడని, హైదరాబాద్ సంస్థానంలో 26దళిత బాలికల పాఠశాలను స్థాపించి వారి అభ్యున్నతికి పాటుబడిన మహనీయుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఏంసీ శ్యాం సుందర్, మేనేజర్ నాగేశ్వర్ రావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, సీనియర్ అసిస్టెంట్లు అనూష, మమతారెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## టెంపుల్ అల్వాల్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలు



**అల్వాల్ మే 22 (నిఘా న్యూస్):** టెంపుల్ అల్వాల్ లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వాస నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి గురువారం ఉదయం స్వామికి మన్య సూక్తం విధానం, అభిషేకము, అర్చన అనంతరము శ్రీ పంచముఖ భక్తాంజనేయ స్వామి కళ్యాణం ఆలయ అర్చకులు పెద్ది శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి 34 లక్షల నిధులు మంజూరు


- పాత డ్రైనేజీ పైకప్పులు మార్చి నిధులు దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్, అధికారులు
- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు



**తూప్రాన్, మే 22 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి 12వ వార్డు హైదరగూడలో గతంలో అండర్ డ్రైనేజీ నిర్మాణాల కొరకు 34 లక్షల నిధులు మంజూరు అయినవి, కానీ మంజూరైన నిధులను ప్రక్కదోవ పట్టిస్తూ గతంలో ఉన్న పాత డ్రైనేజీలపై పైకప్పు వేస్తూ తూతూ మంత్రంగా నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు, దీనిని వాసులు వ్యతిరేకిస్తూ పాత డ్రైనేజీలను పూర్తిగా తొలగించి నూతన డ్రైనేజీల కొరకు నిర్మాణాలు చేపట్టాలని 34 లక్షల నిధులను ఉపయోగంలోకి తీసుకురావాలని వారు కోరినారు, నామమాత్రపు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం పై కప్పు వేయడం సరి అయినది కాదని మంజూరైన నిధుల చేత నూతన డ్రైనేజీల నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవాలని 12వ వార్డు కాలని వాసులు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ పరిధి 12వ వార్డు వీధులలో మురికి కాలువలు పూర్తిగా చెత్త చెదారంతో జామై ఎక్కడ చెత్త అక్కడే అన్న చందంగా ఊడిపోయింది, పలుమార్లు అధికారులతో సెలవిచ్చిన ఏ కోషనా పట్టించుకోవడం లేదు వచ్చేది వర్షాకాలం సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. కనుక తక్షణమే మున్సిపల్ సంబంధిత అధికారులు శుచి శుభ్రతపై ప్రత్యేక చొరవ చూపాలని 12వ పరిధి వాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డిహైడ్రేషన్‌ను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం

## ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్



**హైదరాబాద్, మే 22 (నిఘా న్యూస్):** ఎండాకాలంలో అధిక ఎండల వలన శరీరం నుండి నీరు చెమటల రూపంలో బయటికి విసర్జన కావడం సర్వసాధారణం. అయితే శరీరంలో నీటి శాతం తగ్గడం మూలాన ప్రజలు డిహైడ్రేషన్ కు గురి అవుతారని ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలోని నల్లకుంట పరిధిలోని ఫీవర్ ఆసుపత్రిలో తనతో పాటు సంబంధిత వైద్య నిపుణులు. జ్వర లక్షణాలు ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. దీంతోపాటు కుక్క కాటుకు గురైన బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. డిహైడ్రేషన్‌కు గురి కావడానికి కారణాలు తెలిపారు. కలుషిత నీరు త్రాగడం. చల్లదనం నిమిత్తం కలుషిత శీతల పానీయాలు త్రాగడం, బజారులో లభించే చెరుకు రసం త్రాగడం, కలుషిత ఆహార పదార్థాలు, తీసుకోవడం వలన వాంతులు విరేచనాలు అయి అతిసార వ్యాధికి గురి కావడం. తద్వారా శరీరంలో నీటి శాతం తగ్గడం వలన, దీంతోపాటు ఎండాకాలంలో అధిక ఎండలకు వడదెబ్బకు గురై వాంతులు విరేచనాలు వస్తాయని వివరించారు. శరీరంలో నీటి శాతం తగ్గడం వలన ప్రజలు డిహైడ్రేషన్‌కు గురవుతారని కారణాలు వివరించారు. లక్షణాలు తెలిపారు. దాహం వేయడం, అలసట, నోరు పోడి బారడం, తలనొప్పి, మూత్రం తక్కువగా రావడం, మూత్రం వేడిగా అనిపించడం, మూత్రం రంగు మారడం, తదితర లక్షణాలు పేర్కొన్నారు. ప్రజలు డీహైడ్రేషన్ కు గురైన వెంటనే డాక్టర్లను సంప్రదించడం శ్రేయస్కరమని హితబోధ చేశారు. పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం వహిస్తే మాత్రం డిహైడ్రేషన్ ప్రభావం శరీరంలోని వివిధ అవయవాలపై చూపుతుందని స్పష్టం చేశారు. కిడ్నీ, గుండె, మెదడు పై ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. సరైన సమయంలో వైద్యం అందకపోతే ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రజలు ఎక్కడ నివసించిన కానీ ఆరోగ్యకర వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సమతుల్యంగా భుజించాలని వెల్లడించారు. బయటికి ప్రయాణిస్తే ఇంటి నీరు సీసాలో తీసుకొని వెళ్లాలని అన్నారు. డిహైడ్రేషన్‌కు గురికాకుండా రోజుకు3 నుండి 4లీటర్ల నీరు తప్పకుండా త్రాగాలని పునరుద్ఘాటించారు. కొబ్బరి నీరు త్రాగాలని, మజ్జిగ తాగాలని సూచనలు చేశారు. కలుషిత శీతల పానీయాలు, కలుషిత ఆహారం నిషేధించడం శ్రేయస్కరం అన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

## జిహెచ్ఎంసి ఫాగింగ్ సిబ్బందికి కార్పొరేటర్ హేమ సూచనలు



**సికింద్రాబాద్, 22 మే (నిఘాన్యూస్):** జి,హెచ్,ఎంసి కమిషనర్ అర్.వి కర్ణన్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమల నియంత్రణకు జి,హెచ్, ఎంసి ఫాగింగ్ సిబ్బంది గతంలో డివిజన్ కు ఒక్కరిద్దరు మాత్రమే ఉండేది. ఐతే ఐదు డివిజన్ లకు సంబంధించిన మొత్తం సిబ్బందిని కలిపి కమిషనర్ ఆదేశాల మేరకు రోజుకు ఒక్క డివిజన్ చొప్పున ఫాగ్ చేస్తే త్వరిత గతిన పనులు పూర్తి అవుతాయని జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశించారు. అనంతరం తగు సమాచారం డివిజన్ల కార్పొరేటర్లకు సూచనలు చేశారు.

ఆయా సూచనల మేరకు కార్పొరేటర్ హేమ మున్సిపల్ ఫాగింగ్ సిబ్బందినీ కలసి డివిజన్‌కు సంబంధించిన పనులను చేసే విధానాన్ని విడమరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు దోమల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేస్తున్నామని ప్రజలు కూడా చెత్త కుప్పలు కుప్పలుగా ఎక్కడ బడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలని అలా చేయని పరిస్థితుల్లో బస్తి కలని వాసులు వృద్ధులు, పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని రోగాలను నివారించడానికి శుభ్రత పాటించాలని రాబోయేది వర్షాకాలం అని తగు జాగ్రత్తలు పాటించకుంటే ఇబ్బంది పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎప్పటికప్పుడు శుభ్రత విషయం పై ప్రజలు సమాచారం అందివ్వాలని కోరుతూ ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి సూపర్వైజర్ యూనస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్తి శిక్షణ



**ధర్మపురి, మే22(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనంత రామ కృష్ణ, జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రెడ్డిలు సందర్శించారు. కార్యక్రమ నిర్వహణ తీరును, ఏర్పాట్లను పరిశీలించారు. రిసోర్సు పర్సన్లు ఉపాధ్యాయులతో చర్చిస్తున్న అంశాలను పరిశీలించారు. మధ్యాహ్నం సెషన్ లో అనంత రామకృష్ణ ఉపాధ్యాయులకు ప్రేరణా కలిగించే పలు విషయాలను తెలియజేస్తూ ఉత్సాహాన్ని కలిగించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో రిసోర్సు పర్సన్లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్,రిసోర్స్ పర్సన్లు జాడి శ్రీనివాస్,గుర్రాల గంగారెడ్డి, గంకిడి వెంకటరమణ రెడ్డి, హైమావతి, సిరిపురం సునిల్, ఈగం సంతోష్, సతీష్, జలపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో చేరిన వైసిపి సర్పంచులు



**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాని**

చంద్రగిరి, మే 22 (నిఘా న్యూస్): వైసిపి మద్దతుతో గెలిచిన ముగ్గురు సర్పంచులు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) సమక్షంలో టిడిపిలో చేరి చెవిరెడ్డి కుటుంబానికి, వైయస్సార్సీపి కి బిగ్ షాక్ ఇచ్చారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం చిగురువాడ, కె.సి పేట, పద్మావతిపురం సర్పంచ్‌లు ఎం ప్రదీప్ రెడ్డి, పినాకిని పిపాసి, జ్యోతి రాజేంద్ర తన అనుచరవర్గంతో వైసీపీ నుండి టిడిపిలో చేరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనను, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) చేసిన అభివృద్ధిని చూసి టిడిపి పార్టీలో చేరామని వైసిపి సర్పంచులు. తెలిపారు. తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో వైసిపి పార్టీ నుండి వచ్చిన సర్పంచ్లకు వారి అనుచరుగణానికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చిగురువాడ,కె.సి పేట, పద్మావతిపురం సర్పంచ్‌లు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం శ్రేయస్సు కోరిన పాలన కొనసాగిస్తుందని తెలిపారు. గత వైసిపి పాలకులకు ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ పాలకులకు చాలా వ్యత్యాసం ఉందని గతంలో రాక్షస పాలన కొనసాగిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని తెలిపారు. చెవిరెడ్డి పాలనలో పంచాయతీలలో వారి కుటుంబ పాలన కొనసాగిందని పంచాయతీలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో సర్పంచులు జ్యోతి రాజేంద్ర, పిపాసి, ప్రదీప్ రెడ్డి లను పార్టీలో చేరాలని కోరగా గత వైసిపి పాలకులు చెవిరెడ్డి వలన పార్టీలో చేరలేదన్నారు. తిరుపతి రూరల్ మండలంలో ఇంటి పట్టాలు లేనివారికి ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. పార్టీలో చేరిన సర్పంచులు ఎమ్మెల్యే పులివర్తి నానిని గజపూలపాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, మబ్బు దేవ నారాయణరెడ్డి, గణపతి నాయుడు, కొరకాల్వ సుధాకర్, గొల్లపల్లి భాను, కృష్ణమూర్తి రెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ముని కృష్ణారెడ్డి హనుమంత రెడ్డి, ధనుంజయ రెడ్డి సి.పరంధామయాదవ్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారం రెడ్డి కళ్యాణి దంపతుల 27వ పెళ్లి రోజు సందర్భంగా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, అనిల్, అరవింద్, నారం రెడ్డి, అభినయ రెడ్డి,అనూహ్య రెడ్డి, అరవింద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- గజ్వేల్, మే 22 (నిఘా న్యూస్):

## కూచిమళ్లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వలిగొండ, మే 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ తల్లి లక్ష్మమ్మ ఇటీవల మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి సీనియర్ నాయకురాలు పనుమటి మమత మహేందర్ రెడ్డి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో పర్యటించిన మంత్రి



**కొలిమిగుండ్ల, మే 22 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం పర్యటించారు. పట్టణంలోని ఆయా కాలనీలలో మురికి నీరు ఉన్న ప్రాంతాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలలో ఉన్న ప్రజలు దుర్వాసన వస్తున్నదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్లపై మురికి నీరు లేకుండా చూడాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## ఆర్‌సి పురంలో హనుమాన్ జయంతి వేడుకలు



**రామచంద్రాపురం, మే 22(నిఘా న్యూస్):** మండలంలో పలుచోట్ల హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు వైభవంగా నిర్వహించారు. గురువారం మండలంలోని శ్రీ శక్తి పీఠం, ఆంజనేయ స్వామి దేవాలయం, నెత్తుకప్పంలోని వానర వనం వద్ద ఉన్న ఆంజనేయ విగ్రహానికి ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శక్తి పీఠంలో హనుమంతుని విగ్రహానికి లక్ష అరటి పండ్లు తమలపాకులతో పీఠాధీశ్వరి రమ్యానంద భారతి మహాస్వామి, కూర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహా స్వామిలు విశేషంగా అభిషేకాలు నిర్వహించి, భక్తులకు ప్రసాదంగా అరటి పండ్లను పంపిణీ చేశారు.రాయల చెరువు కట్ట కింద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి చిత్రపటాన్ని వాహనంపై అదృష్టంపజేసి పుష్పాలతో అలంకరించి శోభాయాత్రను ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ జండా ఊపి ప్రారంభించారు. ఈ శోభాయాత్ర పివిపురం, రామచంద్రాపురంనడవలూరు, నెనూరు, టిటి కండ్రిగ, కుప్పం బాదూరు మీదుగా సాగింది. శోభాయాత్రలో హనుమంతుని చిత్రపటానికి గ్రామాలలో భక్తులు ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తంజావూరు నాగూర్ శెట్టి, భారతి, అబ్బూరు దేవరాజుల నాయుడు, హనుమంతుని భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో రూ.19 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. అమృత, డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 22(నిఘా న్యూస్):



బతుకమ్మ కుంట లోని ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ, హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ ను కోరారు. బతుకమ్మ కుంట బస్తీ వాసులతో కలిసి ఆమె గురువారం కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మిరియాల శ్రీనివాస్ జె.బాలరాజ్, ఎస్, శేఖర్, ఆర్బిఐ రమేష్, కే.బాలకృష్ణ, సందీప్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 22(నిఘా న్యూస్):

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**హబ్సిగూడ, మే 22 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్‌లోని హబ్సిగూడ ఎన్.జి.ఆర్.ఐ శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మోత్సవం (జయంతి)ప్రత్యేక పూజలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయం ఈవో వెంకన్న, ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర శర్మ, జూనియర్ అసిస్టెంట్ పెద్దిగారి శ్రీకాంత్, అర్చకులు సంతోష్ శర్మ, శ్రీకాంత్ శర్మ, ధర్మకర్తలు బికుముళ్ళ అంజయ్య, ఈగ అంజయ్య, దేవిరెడ్డి, ధర్మేంద్రనాయక్ (ధర్మా), రాఘవేంద్ర, మదన్ గౌడ్, అమరేశ్వరీ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం కలెక్టర్‌కు వినతి పత్రం





**ఏలూరు, మే 22 (నిఘా న్యూస్):** చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా రెండవ విడత నాలుగవ రోజు మధ్యాహ్నం ఏలూరు జిల్లా కలెక్టర్ కె, వెట్రి సెల్వికి, సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏ లు విడుదల, నూతన పి ఆర్ సి, అమలు కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపి సిపి ఎస్ ఈఏ, రాష్ట్ర అధ్యక్షులు బాజీపఠాన్, అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వర్ రావు, హుస్సేన్,తిమ్మన ప్రసాద్, ఏపి జి ఈ ఏ, ఏలూరు జిల్లా అధ్యక్షులు రాము, వి ఆర్ ఏ, అసోసియేషన్ సభ్యులు, గ్రామ వార్డు సచివాలయం సభ్యులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఐక్యవేదిక ప్రతినిధులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట, మే 22 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామంలో ఉరి చివరి ఉన్నా ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు చేరుకుని స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించారు.

## హన్మకొండ ఏసీపీగా నరసింహారావు






**వరంగల్, మే 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు హన్మకొండ డివిజన్ నూతన ఏసీపీగా నరసింహారావు నేడు బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏసీపీ కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన నరసింహరావు గతంలో హన్మకొండ, జనగామ, నర్సంపేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


### డబుల్ బెడ్ రూమ్ పేస్ టూ అధ్యక్షుడు శ్రీహరి గౌడ్



**దమ్మాయిగూడ, మే 22, (నిఘా న్యూస్):** ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ పేస్ టూ అధ్యక్షుడు శ్రీహరి గౌడ్ అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని టూబి హెచ్‌కే పేస్ టూ కమిటీ ఆధ్వర్యంలో 31 బ్లాక్ వద్ద ఉచిత వైద్యాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని అధ్యక్షుడు శ్రీహరి గౌడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. షుగర్, బిపి, వ్యాధులకు సంబంధించి అన్ని పరీక్షలు చేసి వారి వారికి కావాల్సిన మందులను ఉచితంగా ఇస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ శిబిరం ప్రతి వారము ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కమిటీ సభ్యులు, డాక్టర్స్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యుజీడీ, వాటర్ పైప్ లైన్ పూర్తి చేయాలి

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, మే 22 (నిఘా న్యూస్):** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలం కాలనీలలో పెండింగ్ లో ఉన్న యుజీడీ, వాటర్ పైప్ లైన్ పూర్తి చేయాలని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కోరారు. గురువారం ఆయన, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్, ఎస్ బీ ఎండి ఆశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పెంటారెడ్డి నగర్‌లో కార్పొరేటర్ శాంతి పర్యటన



**అల్వాల్, మే 22(నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని పెంటారెడ్డి నగర్ లో గురువారం స్థానిక కార్పొరేటర్ శాంతి రెడ్డి పర్యటించారు. మురుగు నీటి సమస్యపై ఆమెకు స్థాని కులు ఫిర్యాదు చేయడంతో హెచ్ ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బీ మేనేజర్ చారితో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, సమస్యను పరిశీలించారు. సంబంధిత సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శాంతి రెడ్డి, అధికారులను ఆదేశిం చారు. అడ్డంకిని క్లియర్ చేయాలని మరియు కొత్త లైన్ వేయడానికి ఒక ప్రతిపాదన ను కూడా సిద్ధం చేయాలని ఆమె, అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ఇమ్రాన్, పోచయ్య, ప్రేమ్,యాదగిరి,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి వేడుకల్లో...

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం

### రామదూత సంస్థ అధ్యక్షుడు డా. శ్రీధర్



**తిరుపతి, మే 22(నిఘా న్యూస్):** వైశాఖ బహుళ దశమి వీర హనుమాన్ జన్మదిన వేడుకలను ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం పేరిట వీర హనుమాన్ జన్మోత్సవంగా గురువారం శ్రీ రామదూత ఫౌండేషన్ అధ్యక్షుడు, శ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక కపిలతీర్థం కూడలి వద్ద వేడుకగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలలో భాగంగా వీర హనుమాన్, ఆపరేషన్ సింధూర్ చిత్రపటాలను ఏర్పరిచి వారికి విశేష పూజ, జై బోలో హనుమాన్ కి, జై భారత్ మాత సైన్యానికి అంటూ పెద్ద ఎత్తున హర్ష ధ్వనులతో వారి చిత్రపటాలకు పూల వర్షంతో ఘనంగా పూజించడం జరిగినది. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటం అందరిని విశేషంగా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా రామదూత సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరుపుకునే హనుమాన్ జయంతికి ఒక ప్రత్యేకత ఉన్నదని, ఆపరేషన్ సింధూరి పేరిట భారతదేశంతో పోటీపడుతున్న పాక్ సైన్యానికి మన వీర జవాన్లు హనుమంతు డు ఇచ్చిన శక్తి వలె శత్రువుల గుండెల్లో భయ భ్రాంతులను నింపారని వారికి అభినందనలు తెలియజేశారు. హనుమంతుడు అంటేనే ఒక ధైర్యం, శక్తి, చిరంజీవుడు అంటూ ఆయనను పూజిస్తే అందరికీ తప్పకుండా ఆయురారోగ్యాలు ప్రసాదింపబడతాయని గుర్తు చేశారు. హనుమంతుడి చరిత్ర, చాలీసా ప్రతి ఒక్కరు పాటిస్తే ప్రతి ఒక్కరి చేత కీర్తింపబడతారని పేర్కొన్నారు. ఎస్ వి ఆయుర్వేద కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ హనుమంతుడు అంటేనే ఒక సింధూరం అని, ఆ సింధూరాన్ని ధరించిన ప్రతి ఒక్కరు చిరంజీవులుగా ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి కావాల్సిన రక్షణను సైనికులు ఇస్తున్నట్లు, ప్రతి ప్రజానీకానికి హనుమంతుడి పూజ ప్రధానమని పేర్కొన్నారు. ఎన్నారై డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ విశేష పూజలు అందుకునే హనుమంతుడి ఆశీర్వాదాలు ఆయన నియమ నిబంధనలు పాటిస్తే అందరికీ కలుగుతాయన్నారు. అనంతరం బాణసంచాల ధ్వనుల మధ్య నగరంలో నివసిస్తున్న కొందరు సైనికులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు, నగర ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తిరుమల,డాక్టర్ తిప్పయ్య స్వామి,డాక్టర్ సతీష్,డాక్టర్ రాఘవేంద్ర,డాక్టర్ సురేంద్ర తదితరులు, బిజెపి నాయకుడు గుండాల గోపీనాథ్, సదరు సంస్థ సభ్యులు లక్ష్మణ్, రాటకొండ విశ్వనాథ్, విశ్వ, విష్ణు, హరి,శ్రీ వైద్యశాల సిబ్బంది భాష, సురేష్, కార్తీక్, సత్య, యశోద, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే తుడాలో అవినీతిని వెలికి తీయండి




- తొమ్మిది నియోజకవర్గాల వరకు విస్తరింప జేసాము
- 25 కోట్లతో ఉన్న ఆదాయాన్ని 439 కోట్లకు పెంచాము
- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి, మే 22(నిఘా న్యూస్):** తిరుపతి తుడా కార్యాలయంలో అధికారిగా కాకుండా బాధ్యతగా తుడాను విస్తరింపజేసి మునుపెన్నడూ లేని విధంగా ఆర్థికంగానూ తుడా పరిధిలో అభివృద్ధి చేశామని మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అనేక చోట్ల ఉపన్యాసాలలో ప్రెస్ మీట్‌లో తుడాపై విచారణ జరిపించాలని జరిపిస్తున్నామని అనేకమార్లు ప్రస్తావించడం హాస్యాస్పదంగా ఉందని తుడాభివృద్ధిపై విచారణలు జరిపించమని అధికార పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అలాగే సంబంధిత అధికారులను కోరినదే తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధి చేసేమే గాని అవినీతి చేయలేదని చంద్రగిరి నియోజక వర్గ వైసీపీ ఇన్ చార్జ్, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సవాల్ విసిరారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హయాంలో, తుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం పాటు తుడా కీర్తి ప్రతిష్టతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తేవడం జరిగిందన్నారు. ఒకప్పుడు తుడా అంటే ఎవరికి తెలియని, తుడా ఒక నియోజక వర్గానికి ఒక గ్రామానికి పరిమితమై ఉండేదన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే తాము 41 మండలాలు, తొమ్మిది నియోజక వర్గాలను కలుపుకుని తుడా పరిధి పెంచి అన్ని నియోజక వర్గాలు, గ్రామా పంచాయితీ, మున్సిపాల్టీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వాకే ఆ కీర్తి ప్రతిష్టలు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతాయన్నారు. ఆవిధంగా తుడాను అభివృద్ధి చేయడంతో పాటు తుడా సంస్థకు ఆదాయం పెంచామని, అయితే కూటమి నేతలు, పులివర్తి నాని తుడా నష్టాల్లో ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దమ్ముంటే కూటమి ప్రభుత్వానికి, నానికి తుడా సంస్థలో జరిగిన అవినీతిని వెలికి తీయాలని, కక్ష్య సాధింపు ధోరణికి వెళితే న్యాయ స్థానంలో కూటకి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునీశ్వర్ రెడ్డి, చంద్రమౌళి, మల్లారపు వాసు, మల్లెముగ్గల ఉమాపతి వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మహిళా సంఘాల నేతలు



**తూప్రాన్, మే 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్డు చెరువుకట్ట పైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వివిధ మహిళా సంఘులు ప్రతినిధుల ద్వారా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుం దని వారు తెలిపారు. ఇందులో మెప్మా సిఓ ఆసియా, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# కేశవరావుది ఎన్కౌంటర్ కాదు హత్య

### తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలి యాదయ్య



**వలిగొండ, మే 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలి యాదయ్య మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అనారోగ్యంతో ఉండగా ఒరిస్సా రాష్ట్రంలో పట్టుకొని చత్తీస్గడ్ దండకారణంలోని అంబుజమాడు అడవులలో హత్య చేసి ఎన్కౌంటర్ కట్టుకథలు అల్లుతున్నారు. కామ్రేడ్ కేశవరావు బసవరాజుది నిజమైన ఎన్కౌంటర్ గా నమ్మించి అమాయకులైన 27 మంది ఆదివాసులను హత్య చేసి భారీ ఎన్కౌంటర్ గా చిత్రీకరిస్తూ న్నారు. ఒక దేశంలోని పౌర సమాజమంతా ఒకవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తుంటే మరోపక్క సరిహద్దులోని ప్రజలను పర్యాటక ప్రజల ప్రాణాలను ఉగ్రవాదులకు బలిస్తూ సరిహద్దులోని సైన్యాన్ని మధ్య భారత దేశంలో మోహరించి ఆ ప్రాంతంలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టనీకి స్థానిక ఆదివాసి ప్రజలను అక్కడి నుండి తరిమి వేస్తున్నారు. స్థానిక ప్రజలు మేము ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్లే ప్రసక్తే లేదు మా జంగల్ మాభూమి మా ఊర్లో మా సర్కార్ అంటూ నినదిస్తూ తిరుగుబాటు చేస్తున్నారు. ఆ తిరుగుబాటుకు మావోయిస్టు పార్టీ అండదండలు ఉన్నాయి కనుక మావోయిస్టు పార్టీని భూస్థాపితం చేయాలని కలలుగన్న కేంద్ర ప్రభుత్వం. మావోయిస్టు ముసుగులో అక్కడి ఆదివాసులను, మావోయిస్టులను ఆధునిక ఆయుధాలు డ్రోన్లతో దాడులు కొనసాగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో మరింత ముందుకు దూసుకుపోతూ నిరంతరం కొనసాగిస్తున్నది. బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నది. ఇటువల అనేకమంది మావోయిస్టు నాయకులు అనారోగ్యంతో బాధపడుతుండగా పట్టుకొని హత్యలు చేసినట్లు ఇప్పుడు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, బసవరాజును కూడా హత్య చేసి, కట్టు కథలు అల్లడం భారత పాలకులకు పోలీసు వర్గాలకు కొత్తేమి కాదు. నాడు చారు మజున్దారును హత్య చేసిన ఇందిరా గాంధీ కూడా నక్సలిజం అంతమయ్యిందని, పరిణామం ఏమైందో ఇప్పుడు మన కండ్ల ముందే ఉన్నది కనక కేశవరావు అమరత్వంతో ఉద్యమానికి తీరని నష్టం జరగవచ్చు కానీ ప్రజలు తిరిగి అదే పోరాటాన్ని నిలబెడతారని చరిత్ర మనకు రుజువు చేస్తుంది. కామ్రేడ్ కేశవరావు హత్యను ఖండించారు. ఎన్కౌంటర్లో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరం కింద విచారణ కొనసాగించి బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు చేపట్టి శిక్షించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు కొనసాగించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కుంభం కుమారుడి నిశ్చితార్థంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి




**వలిగొండ, మే 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీరాంరెడ్డి నిశ్చితార్థం జెఆర్‌సి ఫంక్షన్ హాల్ జూబ్లీహిల్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంతకంట్ల జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**పెబ్బేరు, మే 22 (నిఘా న్యూస్):** మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా ఎంతో ఉత్కంఠగా మధ్యలో నడిచిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి అధ్యక్షులుగా ఎన్నికైన ఎచ్ఎంటివి కరస్పాండెంట్ నరేంద్రచారి వారి టీం సభ్యులను, మహబూబ్ నగర్ సూరవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు నరేంద్రచారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు గోరేటి. రమేష్, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరశురాముడు, కోశాధికారి బి.రమేష్, గోకరన్న, కె.వినోద్‌ను సన్మానం చేశారు.

## దత్తగిరి తపోవనంలో హనుమాన్ జయంతి



**చిట్యేలి, మే 22 (నిఘా న్యూస్):** చిట్యేల్ మండలంలోని తిమ్మాయిపల్లి క్రాస్ నందు శ్రీ దత్తగిరి నారాయణ తపోవన ఆశ్రమంలో హనుమాన్ జయంతి సందర్భముగా వేకువజాము నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణతో స్వామివారిని ఆకు పూజతో అలంకరించి వేకువజామున సుప్రభాత సేవ ప్రత్యేక అభిషేకములతో హనుమాన్ జయంతి భక్తులతో కిటకిటలాడుతూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదముతో శ్రీరామచంద్రునికి వినిపించేలా భక్తాదులు నామ స్మరణతో మారుమోగింది. వచ్చిన బక్మాదులకు తీర్థప్రసాదాలు ప్రతి ఒక్కరు స్వీకరించి ఈ హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పీఠాధిపతి నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ జయంతి ఉత్సవ సందర్భంగా ఉదయం అల్పాహారం విందుతో మధ్యాహ్నం వచ్చిన భక్తాదులందరికి భోజన సదుపాయం కార్యక్రమం అత్యంత ఘనముగా తపోవన ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం వచ్చిన భక్తాదులందరికి చేపట్టడం జరిగింది. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆలయ కమిటీ సభ్యులు పెద్దలు ఘనముగా జయంతిని నిర్వహించారు.

## విజయ్ భాస్కర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**టేకులసోమారం, మే 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనుమటి విజయ్ భాస్కర్ రెడ్డి కుమారుడు కృష్ణకాంత్ రెడ్డి ఇటివల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. వారితో పాటు మండల పార్టీ అద్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,పార్టీ నాయకులు పనుమటి మమత నరేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి చేగూరి భారతమ్మ గోపాల్, గ్రామశాఖ అద్యక్షులు చేగూరి జంగయ్య, పడమటి అనంతరెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, బాల నరసింహ, సత్తిరెడ్డి, కలుకూరి వెంకటేష్, కాసుల పరమేష్, చేగూరి నరసింహ, సుబూరు నరసింహ, జాంగీర్ తధితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నంబాల మృతికి నిరసన

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ సిపిఎం**



**ఆలేరు, మే 22 (నిఘా న్యూస్):** సిపిఐ మావోయిస్టు కేంద్రకం పీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు, మరో 26 మందిని ఎన్కౌంటర్ పేరుతో పట్టుకొని కాల్చి చంపడాన్ని ఖండిస్తూ మే 22న ఆలేరు పట్టణ కేంద్రంలోని వేణు కాంప్లెక్స్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ, (ఎంఎల్.) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది సిపిఐ సిపిఐఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, సిబ్బంది నివాళులు**



**నారాయణపేట, మే 22 (నిఘా న్యూస్):** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు. స్వతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు, అసమానతలు, మూడ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు. జోగిని,దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఎస్ఐలు శివశంకర్, మద్దయ్య, బిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్ కార్యాలయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా హనుమాన్ జయంతి



**ఇల్లందు మే 22 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతుల పేర్ల మీద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి –వెంకటలక్ష్మి హరి హరి క్షేత్రం నందు భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్ర చైర్మన్ గందే సదానందం, ఈవో సూర్య ప్రకాష్, మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీను,బోళ్ల సూర్యం, హరినాథ్ బాబు, ఉలింగ సతీష్, గిన్నారపు రవి, బొల్లి రాజు, బాబురావు, మేకల నాగేష్, మాధవ్, శంకర్, వెంకన్న, సాయి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంటలో తిరంగా ర్యాలీ



**నల్లకుంట, మే 22(నిఘా న్యూస్):** ఆపరేషన్ సింధూర్ కు, భారత సైనికుల త్యాగాలను స్మరిస్తూ నల్లకుంట డివిజన్ లో గురువారం తిరంగా ర్యాలీని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ అమృత ఆధ్వర్యంలో నరసింహ బస్తి రైల్వే ట్రాక్ వద్ద ప్రారంభమైన ర్యాలీ డివిజన్లోని అన్ని బస్తీలు కాలనీల మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌతమ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట్ కన్వీనర్ శ్యామ్ రాజు, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, నర్సింగరావు శ్రవణ్, జ్యోతి, వరలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో హనుమాన్ జయంతి వేడుకలు



**అంబర్‌పేట, మే 22 (నిఘా న్యూస్):** అంబర్‌పేట ప్రేమ్ నగర్ గురువారం శ్రీ వీరా అభయాంజనేయ స్వామి సహిత శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని దేవాలయంలో స్వామివారికి అభిషేకం, ఆకు పూజ, సింధూర పూజ, ముఖ ద్వారము దగ్గర పూజ, మన్యుసూక్త పంచసూక్తములచే హెూమం నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం, మహా హారతి నీరాజనం తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరిగింది. సాయంత్రం రథోత్సవం విదోత్యవం సేవ ఘనంగా జరిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం గుప్త, బాల్ రెడ్డి, ధన్ రెడ్డి, కిషన్ గుప్తా, భాస్కర్ రెడ్డి, ఎన్.బి.రమేష్, రవీందర్ గుప్తా, జూలూరు తిరుపతి గుప్తా, ప్రేమ్ దాస్, సత్యనారాయణ, సి.హెచ్.యాదగిరి, లింగయ్య, ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు, ఆచార్యఆత్రేయ, శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పాకాల లోనే విద్యుత్ కార్యాలయం కొనసాగించాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ భాష**



**చంద్రగిరి, మే22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల లోనే విద్యుత్ రెవిన్యూ కార్యాలయము కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాష గురువారం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాషా మాట్లాడుతూ పాకాల మండల కేంద్రం నందు గత 75సంవత్సరాలుగా విద్యుత్ రెవిన్యూ కార్యాలయము కొనసాగుతున్నదని తెలియజేశారు. కార్యాలయ పరిధిలో పాకాల, పెనుమూరు, పులిచెర్ల, పూతలపట్టు, ఐరాల మండలాలు ఉండేవని, అవి దశలవారీగా మండలాలను తొలగిస్తూ ప్రస్తుతము పాకాల మండలము మాత్రమే, కార్యాలయ పరిధిలో నడుస్తున్నదని పేర్కొన్నారు. మండలంలోని రైతులు, ప్రజలు విద్యుత్ బిల్లుల రాయితీ, సర్వీసు,పేరు మార్పులు చేసుకోవాలన్నా, మీటర్ రద్దు పరచుకోవాలన్నా, ఈ కార్యాలయములోనే పని పూర్తి అయ్యేదని అన్నారు. అందరికీ ఉపయోగకరముగా ఉన్న ఈ కార్యాలయమును ప్రస్తుతము చంద్రగిరికి మార్చడము వలన రైతులు పాకాల నుండి 30 కిలోమీటర్ల దూరములో ఉన్న చంద్రగిరి వెళ్లవలసి వస్తున్నదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన విద్యుత్ రెవిన్ కార్యాలయం చంద్రగిరి నుండి తిరిగి పాకాల మండల కేంద్రముకు తీసుకురావడానికి విద్యుత్ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.

# విద్యార్థులు సామర్థ్యాలు సాధించేలా బోధన

**ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఎంఈవో విజ్ఞప్తి**




**కారేపల్లి, మే 22 (నిఘా న్యూస్):** కారేపల్లివిద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా బోధన సాగించాలని ఎంఈవో డీ.జయరాజు అన్నారు. బాష, గణిత, కనీస సామర్థ్యాల సాధనపై మండల స్థాయి ఎస్‌జీటీ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, డీఎస్సీ–2008 ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు కారేపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నారు. గురువారం మూడవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో, కోర్స్ డైరక్టర్ జయరాజ్ మాట్లాడుతూ విద్యాభోధనలో వ్యూహాలు అనుసరిస్తూ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు, గుణాత్మక విద్యను అందించటానికి టీఎల్ఎం, గ్రంథాలయంను వినియోగించుకోవాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి పాఠశాల నిర్వాహణలో, విద్యార్థులు నమోదుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలం మండల రిసోర్స్ పర్సన్లు బీ.శ్యామ్‌లాల్, ఎల్.లక్ష్మణ్, బీ.శ్రీను, బీ.రామకోటి, జాకీర్, కే.బాలాజీ, మోహన్, బీ.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



**అశ్వారావుపేట, మే 22 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ మారుతీ నగర్‌లో మంచినీటి సరఫరా చేయాలంటూ స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో గురువారం రోడ్డు ఎక్కారు. ఐదు రోజులుగా నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్న తమ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి చెందిన విద్యుత్ బోర్ మోటార్ మరమ్మత్తులకు గురైంది. దీంతో గత ఐదు రోజులుగా కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. రెండు రోజుల తర్వాత వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. అవి చాలీచాలనట్లు ఉన్నప్పటికీ సర్దుకున్నామని వాపోయారు. ఎట్టకేలకు గురువారం విద్యుత్ మోటార్ కు మరమ్మతులు చేసి బిగించారు. కానీ ఒక గంట సేపటికే మోటార్ కు వచ్చే విద్యుత్ లైన్ ఎక్కడో తెగిపోవడంతో బోర్ మోటార్ కు కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం తలెత్తిన ఈ సమస్యకి సాయంత్రం వరకు పరిష్కారం చూపలేదని ఆగ్రహం వ్యక్తపరిచారు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్న, సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడడం లేదని ఆరోపిస్తూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని ఆందోళన చేస్తూ మహిళలతో మాట్లాడారు. సమస్యను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని నచ్చజెప్పి ఆందోళన విరమింపచేశారు.

# సుదిమళ్లలో హనుమాన్ జయంతి వేడుకలు



**ఇల్లందు, మే 22 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ గుడి నందు హనుమాన్ జయంతి సందర్భంగా సుదిమళ్ళ,కొత్తూరు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలంటూ తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత సత్యనారాయణ వర్ధంతి



**ఇల్లందు, మే 22 (నిఘా న్యూస్):** కార్మికోద్యమ నేత పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి పాల్వంచ మాజీ ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ తొలి అధ్యక్షులు పర్స సత్య నారాయణ 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై పర్స చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కార్మిక కుటుంబాలతో పర్సా జీవితం ముడి పడి ఉన్నదని కొత్తగూడెం లోనే తన అంత్యక్రియలు జరుపాలని ఆయన కోరిక మేరకు కొత్తగూడెంలో అంత్యక్రియలు జరిగాయని కార్మిక పక్ష పతిగా పని చేసిన మహా నేత అని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నాడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎంఎల్ఏగా విశాఖ ఉక్కు సాధన కోసం తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఘనుడు పర్స సత్యనారాయణ అని కొనియాడారు. ఆయనకు నివాళి అర్పించడం అంటే కార్మికుల శ్రేయస్సు కోసం పని చేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమూద్,సత్యనారాయణ, కోరి, రమేష్, సామ్యా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురంలో హనుమాన్ జయంతి వేడుకలు



**అనంతగిరి, మే 22 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. ఆలయ పూజారీ నల్లాని చక్రవర్తుల లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో రుద్ర సూక్తమ, ఫల పంచామృతాలు, 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. అనంతరం రుద్ర హవనము, మన్యసూక్య హెూమాలు చేపట్టారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సహస్రనాగవల్లి సహిత సహస్ర నామార్చన 1085 తమలపాకులతో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జొన్నలగడ్డ కృష్ణ,చాపల శ్రీనువాసరావు, గ్రంధి రామారావు, యూత్ సభ్యులు, మహిళ భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శం

**వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు**



**కర్నూలు, మే 22 (నిఘా న్యూస్):** కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శమని, ప్రత్యేకించి యువత ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే హనుమంతుని పట్టుదల పరాక్రమం అలవరచుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్ల లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, హెూలగుందలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మద్దికేర మండలం, బురుజుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరులోని శ్రీ రామాలయం, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మిడుతూరు మండలం, కలమందలపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషాలంకరణలు, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, తదనంతరం వక్తలచే హనుమజ్జయంతి విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు వినిపించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి లంచం పిచ్చి

**● కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కు మూడు వేలు ● ప్రైవేట్ ల్యాబ్ ల్లో టెస్టులకు అదనంగా ఖర్చు ● అంబర్‌పేట ప్రసూతి ఆస్పత్రిలో అవినీతి దందా**

**అంబర్‌పేట, మే 22 (నిఘా న్యూస్):** దేశంలో పెరుగుతున్న జనాభాను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకపక్క కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహిస్తుండగా, మరో పక్క ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రభుత్వాల ఆదేశాలను తుంగలో తొక్కుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇద్దరు పిల్లల తర్వాత ఆడవారు ట్యూబెక్టమీ, మగవారు వేసక్టమీ ఆపరేషన్ లను చేయించుకోవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఈ మేరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి. ఇందులో భాగంగా గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే ఆడవారికి ఒక్కొక్కరికి రూ.1,500 నగదు బహుమతిని అందజేసేవారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన ఘటన నేపథ్యంలో ప్రత్యేక క్యాంపుల ద్వారా కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఐదారుగురు మహిళలకు ఒకేసారి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను వైద్యులు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే మహిళలకు ఉచితంగా అన్ని రకాల టెస్టులు చేసి, ఆ తర్వాత ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. ఉచితంగా చేయాల్సిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రభుత్వాసుపత్రుల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే కొంతమంది ఆయాలు మహిళల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇదేవిధంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని అంబర్‌పేట మున్సిపల్ కాలనీలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలంటే డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆపరేషన్ చేయించుకునే మహిళలకు ఇక్కడ టెస్టులు కూడా చేయడం లేదని, బయట ప్రైవేట్ ల్యాబ్ లలో టెస్టులు చేయించుకుని రమ్మని ఇక్కడి సిబ్బంది చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

బయట ల్యాబ్‌లో టెస్ట్ చేయించుకుంటే ఒక్కో పేషెంట్‌కు రూ.3,600 ఖర్చవుతుందని, టెస్టు చేయించుకుని వచ్చిన తర్వాత ఆపరేషన్ చేయడానికి ఇక్కడ పనిచేస్తున్న ఆయాలు మూడు వేలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల పటేల్ నగర్‌కు చెందిన ఓ పేద మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి వస్తే మూడు వేలు ఇచ్చిన తర్వాతే అక్కడ పనిచేసే ఆయా ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకువెళ్లిందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా ఓ వైద్యుడి భార్య రెండు రోజుల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి రాగా, ఇక్కడ ల్యాబ్ సౌకర్యం లేదని బయట టెస్టులు చేసుకుని రావాలని ఆసుపత్రిలో పనిచేసే సదరు ఆయమ్మ చెప్పింది. దీంతో గత్యంతరం లేక వైద్యుడి భార్య రూ.3,600 చెల్లించి ప్రైవేట్ ల్యాబ్‌లో టెస్టులు చేయించుకుని వచ్చింది. ఆమె టెస్ట్ రిపోర్టులను వైద్యులకు చూపించక ముందే గురువారం ఉదయం వైద్యుడి భార్యకు ఆస్పత్రిలో పనిచేసే ఆయమ్మ ఫోన్ చేసింది. మీరు రూ.3000చెల్లిస్తే శుక్రవారం ఉదయం ఆపరేషన్ చేస్తామని చెప్పడంతో ఆమె అవాక్కయింది. డబ్బులు ఎందుకు ఇవ్వాలని మహిళ అడిగితే మత్తు ఇచ్చే డాక్టర్‌కు, ఆపరేషన్ చేసే ఇన్స్ట్రుమెంట్లకు ఇవ్వాలంటూ ఆయమ్మ చెప్పింది. తాను అడిగిన డబ్బులు చెల్లిస్తే శుక్రవారం ఉదయం ఆపరేషన్ చేస్తామని ఆయమ్మ చెప్పడంతో ఆమె విషయాన్ని భర్తకు తెలిపింది. దీంతో ఆ మహిళ భర్త ఆపరేషన్ చేయడానికి ఆసుపత్రి సిబ్బంది డబ్బులు అడిగిన విషయంపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా మున్సిపల్ కాలనీలోని ప్రసూతి ఆస్పత్రిలో నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు కూడా జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్‌కు తెలియకుండా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చే మహిళల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.




### డబ్బుల ప్రసక్తే లేదు- డాక్టర్ దాక్షాయని

మున్సిపల్ కాలనీలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ట్యూబెక్టమి ఆపరేషన్లు చేయడానికి ఎవరు కూడా డబ్బులు అడగడం లేదని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దాక్షాయని తెలిపారు. అన్ని రకాల టెస్టులు ఇక్కడే జరుగుతున్నాయని చెప్పారు.

అయితే దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు మధ్యాహ్నం 12తర్వాత వస్తే వారికి టెస్టులు జరగవని, అలాంటప్పుడు వాళ్లే స్వయంగా తమ సూచన లేకుండా బయట చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. తాను వచ్చిన తర్వాత ఇప్పటివరకు రెండు వందల ఆపరేషన్లు చేశానని తెలిపారు. సిబ్బంది డబ్బులు తీసుకున్నట్లు తన దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటున్నానని ఆమె తెలిపారు.



## స్మశాన వాటికలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ వేసి అమ్మకాలు జరిపినా మౌనం వహించిన హైడ్రా
- ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని పోరాటం చేస్తున్న ఓ పోలీసు ఉద్యోగి

**మేడిపల్లి, మే 22(నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా మూడవ డివిజన్ పర్వతాపూర్ సర్వే నెంబరు 1లో గల మైనార్టీల గ్రేవ్ యార్డ్‌ను అక్రమంగా ఆక్రమించి అందులో అక్రమ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఈ విషయంపై అనేకమార్లు మైనారిటీ సోదరులు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారులు పట్టించుకోక పోవడంతో, వారు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో మైనార్టీల గ్రేవ్ యార్డు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించుకొని రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ ఆదేశాలతో హైడ్రా సిఐ సైదులు ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఇండ్లలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి అక్కడ నిర్మించిన ఇండ్లను కూల్చివేశారు. మైనార్టీల గ్రేవ్ యార్డులో అక్రమ నిర్మాణాలను తొలగించినందుకు మైనార్టీ సోదరులు హైడ్రా అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## ఉప్పల్ డివిజన్‌కు 5.60కోట్ల నిధులు మంజూరు

### కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, మే 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.5.60 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు కార్పొరేటర్ రజిత రెడ్డి తెలిపారు. ఉప్పల్ గాంధీనగర్‌లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలన్స్ పనికి రూ.85 లక్షల నిధులు, గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షల నిధులతో వెయిటింగ్ హాల్, పాత్‌వే, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్లు వివరించారు. ఉప్పల్ శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహరీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను,ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ, సత్యనగర్, శాంతినగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధులు,ఉప్పల్‌హిల్స్, శ్రీసాయికాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90 లక్షల నిధులు, డివిజన్‌లోని ఇతర కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.58 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ ప్రజలు రుణపడి ఉంటారని కార్పొరేటర్ వెల్లడించారు.



## అక్రమ కట్టడాల కూల్చివేత

**సికింద్రాబాద్, 22 మే (నిఘాన్యూస్):** సీతాఫల్ మండి లో బిట్టు బార్ పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. నిర్మాణదారులు ఎవరు కూడా నిబంధనలకు విరుద్ధంగా గృహ, వ్యాపార నిర్మాణాలు చేపట్టవద్దని ఎసిపి బాల శ్రీనివాస్ హెచ్చరించారు.

## పంచాయతీలను సందర్శించిన బీహార్ సర్పంచుల బృందం



**మేడ్చల్, మే 22(నిఘా న్యూస్):** ఎన్ఐఆర్‌డి తరుపున బిహార్ రాష్ట్రానికి చెందిన 50 మంది సర్పంచ్ ల బృందం గ్రామపంచాయతీ రాజబొల్లారం ను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ రికార్డ్స్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ వినూత్న రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, ఎన్ ఐ ఆర్ డి సభ్యులు సైదిరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

### కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ఏర్పాటు



**వరంగల్, మే 22 (నిఘా న్యూస్):** ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ఈ రోజు వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్ ఓ బి కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డంపింగ్ యార్డ్ కంపుతో...

## డబల్ ఇండ్లలో ఉండలేక పోతున్నాం

- డబుల్ ఇండ్లలో ఉండని వారికి నోటీసులు జారీ చేసిన కలెక్టర్
- దుర్వాసనను నిలువరించాలని బాధితుల వినతి





**దమ్మాయిగూడ, మే 22 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ హైమదిగూడలో డబల్ బెడ్‌రూం నివాసిత ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ కారణంగా వాసన భరించలేకపోతు న్నామని స్థానికులు వాపో తున్నారు. తమ సొంత ఇంటిలో ఉండాలని ఆశపడిన ఇంటి లబ్ధిదారులు ఇక్కడ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే భరించ లేని దుర్వాసనతో నానా అవస్థలు పడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కేసీఆర్ పలువురు పేదలకు ఇక్కడ డబల్ బెడ్ రూమ్ ఇచ్చారు. ఇక్కడ మొదటి నుండి 41 బ్లాక్, చాలా మంది ఇళ్లలో నివసిస్తున్నారు. ఇక్కడ నివసిస్తున్న లబ్ధిదారులకు, నీరు, కరెంటు వసతులు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ బుధవారం, శనివారం మార్కెట్ కూడా నిర్వహిస్తు న్నారు. జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది రోజు విడిచి రోజు వచ్చి తమ ఇళ్ళలోని చెత్తను తీసుకుని వెళుతున్నారని లబ్ధిదారులు తెలిపారు. అయితే, డంపింగ్ యార్డ్ వాసన మాత్రం భరించ లేక తాము ఇక్కడ ఉండలేక పోతున్నామని జిల్లా అధికారులకు తెలిపారు. 18 నెలలు అయిన తర్వాత కలెక్టర్ బెనిఫిషర్ కు నోటీసులు జారీ చేశారు. ఆర్డీవో ఆఫీస్ కి వెళ్లి మీరు ఎందుకు ఇండ్లలో ఉండలేరు దానిమీద వివరణ ఇవ్వాలని కలెక్టర్ సూచిం చారు. డంపింగ్ యార్డ్ వాసన భరించలేక పోతున్నాం అని వివరించారు. దయచేసి ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఇళ్ల లబ్ధి దారులు, అధికారులకు వివరణ ఇచ్చారు.



## పంటి నొప్పి తగ్గించమంటే ప్రాణాలు మింగిన ఆర్ఎంపి


- వచ్చిరాని వైద్యంతో ప్రాణాలు తీస్తున్న డాక్టర్లపై చర్యలకు డిమాండ్
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**కొలిమిగుండ్ల, మే 22 (నిఘా న్యూస్):** సంజామల మండల కేంద్రంలో ఆర్ఎంపీ డాక్టర్ దస్తగిరి వచ్చిరాని వైద్యంతో ప్రజలకు ఇంజక్షన్లు వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజామల మండలంలోని చిన్న కొత్తపేట గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ అనే మహిళ పంటి నొప్పి వస్తుందని ఆర్.ఎం.పి డాక్టర్ దస్తగిరి వద్దకు వచ్చి తన బాధను డాక్టర్ కు తెలియజేసింది. డాక్టర్ దస్తగిరి ఇంజక్షన్ ను సుబ్బలక్ష్మమ్మ నరానికి వేయడంతో ఆమె మూర్ఛపోయి కింద పడిపోయింది. ఇది గమనించిన డాక్టర్ దస్తగిరి బాధితురాలని అంబులెన్స్ లో కోయిలకుంట్ల తరలిస్తుండగా మార్గమధ్యంలో సుబ్బ లక్ష్మమ్మ మృతి చెందింది. బాధితురాలు ఇంజక్షన్ మక్కికి వేయాలని కోరిన డాక్టర్ దస్తగిరి ఇంజక్షన్ నరానికి వేయడంతోనే బాధితురాలు చనిపోయిందని మృతురాలు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఠాగూర్ సినిమాలో లాగా డాక్టర్ దస్తగిరి వచ్చిరాని వైద్యంతో ఇంజక్షన్ ఒకచోట వేయబోయి మరొకచోట వేయడంతో ఒక మహిళ నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళ చనిపోవడానికి కారణమైన డాక్టర్ దస్తగిరి పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు సంజామల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంకా బనగానపల్లె నియోజకవర్గంలో వచ్చిరాని వైద్యంతో శంకర్ దాదా ఆర్ఎంపీలు చాలామంది కొనసాగుతున్నారని అలాంటి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్ఎంపీ డాక్టర్లు ఒకటికి రెండుసార్లు ఆలోచించి వైద్యం చేయాలని గ్రామాలలో ఉన్న ప్రజలు ఏదో రోగం వస్తే మీరు నయం చేస్తారని మీ దగ్గరకు వస్తే మీకు నిజంగా వైద్యం వస్తేనే చేయండి లేకపోతే మాకు తెలియదని మరొక చోటికి పంపించండి. అంతేకానీ వచ్చిరాని వైద్యంతో రోగులకు ఇంజక్షన్ వేసి మరొకసారి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా చూడాలని ఆర్ఎంపీ డాక్టర్లను నియోజకవర్గ ప్రజలు కోరారు.

# కగార్ ఆపరేషన్‌పై పార్లమెంటులో చర్చ జరగాలి

- ప్రభుత్వ భూముల కబ్జాలపై పిడి యాక్ట్ పెట్టాలి
- జిల్లాలోని ప్రాణాంతకమైన యురేనియం ప్లాంటు తరలించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

**కడప, మే 22 (నిఘా న్యూస్):** సిపిఎం జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ చంద్రారెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్), సిపిఎం కడప నగర కమిటీ విస్తృత సమావేశం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలో మూడవ దఫా కొలువుదీరిన బిజెపి ప్రభుత్వం ప్రజల ఐక్యత, దేశ సమైక్యత, సమగ్రతలను గాలికి వదిలేసి ఓట్ల కోసం, మత విభజన రాజకీయాలు చేస్తున్నారని ఇది అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తుందని వారు హెచ్చరించారు. టెర్రరిస్టులకు మతం ఉండదని, ఉన్మాదం మాత్రమే ఉంటుందని, కనీస జ్ఞానం లేకుండా టెర్రరిస్టులకు మతాన్ని అంటగట్టి దేశంలో ఓట్ల కోసం, కాషాయ మీడియా మత రాజకీయాలు ప్రేరేపిస్తున్నారని దేశంలోని లౌకిక ప్రజలు దానిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ ఆదర్శవంతమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని , ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే నిజమైన దేశభక్తిని, పాలకులు గుర్తించే వరకు ప్రజలు సమైక్యంగా పోరాడాలన్నారు. నేడు కేంద్ర హోం శాఖ మంత్రి 2026 మార్చి 26 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తానని, పాలక్ పక్షం ప్రతిపక్షాలతో సంప్రదించకుండా కగార్ ఆపరేషన్ ప్రారంభించి గిరిజనులను, మావోయిస్టులను సుమారు 300కు పైగా ఎన్కౌంటర్లు చేశారని పత్రికల్లో ప్రజా అనుకూల బుద్ధి జీవులు, జర్నలిస్టులు పత్రికల్లో రాస్తున్నారని, వ్యక్తులను నిర్మూలించినంత మాత్రాన వారి సిద్ధాంతాలను, వారి కార్యక్రమాన్ని, ప్రజల నుండి వేరు చేసి, వెనక్కి నెట్టలేరని, మూర?త్వంతో ముందుకు పోవడం సరైనది కాదన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధికి నోచుకోని గిరిజనులలో మావోయిస్టులు పనిచేస్తున్న దండకారణ్యంలోని నాగరికతకు దూరంగా ఉన్న కోటి 25 లక్షల మందికి పైగా గిరిజనులకు, కనీస మౌలిక సౌకర్యాలైన రోడ్డు, కరెంటు, మంచినీరు, స్కూలు, ఆసుపత్రి, రవాణా సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూమిపై హక్కును, లాంటి కల్పిస్తే మావోయిస్టుల అవసరం గిరిజనులకు ఉండదని, గిరిజనులు నాగరిక సమాజంలో కలుస్తారని వారు తెలిపారు. కగార్ ఆపరేషన్ పై, దండకారణ్యంలోని గిరిజనుల అభివృద్ధిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చ జరగాలని వారు డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా వారి అనుయాయ వర్గాలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ, దేగలవాలి బరితెగించి కబ్జాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పైన పీడీ యాక్ట్ లు పెట్టాలని రాయలసీమ నడి బొడ్డు అయిన కడపలో ఈనెల 25 నుండి 29 వరకు జరగబోతున్న నేడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మహానాడు



ప్లీనంరీలో తీర్మానం చేయాలని కోరారు. జిల్లాలోని పులివెందుల నియోజకవం, వేముల మండలం, తుమ్మలపల్లి యురేనియం ప్లాంటు వ్యర్థపదార్థాలు ప్రాణంతకంగా మారాయని, యురేనియం రేడియేషన్ నీటిలో, గాలిలో కలిసి ఆ ప్రాంతం భవిష్యత్తులో స్మశానాన్ని తలపిస్తుందని స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని జిల్లాలోని యురేనియం ప్లాంట్ ను తరలిస్తామని మహానాడులో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం కడప నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్, నగర కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, లక్ష్మీదేవి, రవి, కిరణ్, నరసింహ, రామకృష్ణారెడ్డి, స్టీఫెన్, గోవిందు, వంశి సిపిఎం సభ్యులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com